తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
27 ఏప్రిల్ 2026
పేజీలు : 8



# నో పెట్రోల్ నో డీజిల్

## దళారులకు మాత్రం ఫుల్ సప్లై?

○అన్నపురెడ్డిపల్లి జీసీసీ భారత్ ○ పెట్రోలియం బంక్‌లో గందరగోళం!



**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 26 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని జీసీసీ భారత్ పెట్రోలియం ఇంధన కేంద్రంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ వాహనదారులకు పెట్రోల్ లేదని చెప్పి పంపిస్తున్న యాజమాన్యం, కొందరు మధ్యవర్తులకు మాత్రం సులభంగా ఇంధనం అందిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**వాహనదారులకు 'స్టాక్ లేదు'? మరి దళారులకు ఎలా?**

పెట్రోల్ కోసం బంక్‌కు వచ్చే ద్విచక్ర, నాలుగు చక్ర వాహనదారులకు "పెట్రోల్ లేదు" అంటూ తిరస్కరిస్తున్నారని బాధితులు చెబుతున్నారు. అదే సమయంలో కొందరు వ్యక్తులు పెద్ద మొత్తంలో ఇంధనం తీసుకెళ్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ పరిస్థితి చూస్తే సాధారణ ప్రజలకు ఒక విధానం, మధ్యవర్తులకు మరో విధానం అమలవుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**యాజమాన్యం, సిబ్బంది దురుసు ప్రవర్తన :**

ఈ విషయంపై ప్రశ్నించిన వినియోగదారులతో బంక్ యాజమాన్యం, సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."ఏం చేసుకుంటారో చేసుకోండి" అనే రీతిలో సమాధానం ఇస్తూ బాధితులను అవమానిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**గిరిజనులకు మాత్రమే ఉద్యోగాలు? నిబంధనలు ఉల్లంఘనా?**

జీసీసీ ఆధ్వర్యంలో నడిచే ఇంధన కేంద్రాల్లో గిరిజనులకు ప్రాధాన్యతగా ఉద్యోగాలు కల్పించాలి. అయితే ఇక్కడ ఇతరులను నియమించుకుని బంక్ నడుపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
ఈ నియామకాల్లో పారదర్శకత ఉందా లేదా అనే అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**కనీస సదుపాయాలే లేవు!**

బంక్ వద్దకు వచ్చే వాహనదారులకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం గమనార్హం.గాలి నింపే సదుపాయం (ఎయిర్ ఫెసిలిటీ) లేదు
మరుగుదొడ్ల సదుపాయం లేదు,తాగునీరు, విశ్రాంతి కోసం సరైన ఏర్పాట్లు లేవు,దీంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమా?**

ఇలాంటి ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత శాఖలు, అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది.ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అన్నపురెడ్డిపల్లి జీసీసీ భారత్ పెట్రోలియం బంక్ వ్యవహారం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.సాధారణ ప్రజలకు న్యాయం జరుగుతుందా? అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.





# భువనగిరి యువతకు బంపర్ ఛాన్స్

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా**

**మే 8, 9, 10 తేదీల్లో న్యూ డైమెన్షన్ హైస్కూల్‌లో నిర్వహణ**

**20కి పైగా కంపెనీలు, 3500 ఉద్యోగాలు**

**భువనగిరి, ఏప్రిల్ 26 (జనంసాక్షి)**
భువనగిరి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కీలక ముందడుగు వేశారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ మేరకు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, భువనగిరిని ఉపాధి అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళాను చేపట్టినట్లు తెలిపారు. మే 8, 9, 10 తేదీలలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ హైస్కూల్ ప్రాంగణంలో ఈ మేళా జరుగుతుందని వెల్లడించారు.ఈ జాబ్ మేళాలో దేశవ్యాప్తంగా ప్రముఖ కంపెనీలు పాల్గొని పలు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మిగతా 3లో

# చిన్ననాటి జ్ఞాపకాల పల్లకిలో..
# ఆత్మీయంగా పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పెద్దవూర ఏప్రిల్ 26 జనంసాక్షి
పదేళ్ల ప్రాయంలో కలిసి ఆడిపాడిన ఆ నేస్తాలంతా మళ్లీ ఒక్కటయ్యారు. రెండు దశాబ్దాల క్రితం విడిపోయిన స్నేహితులు, గురువులు ఒకే వేదికపై కలుసుకుని చిన్ననాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. 2004-05 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది.




**గురుదక్షిణ: శాలువాలతో ఘన సన్మానం**

తాము ఈనాడు సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉండటానికి కారకులైన గురువులను విద్యార్థులు భక్తిశ్రద్ధలతో గౌరవించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయులు ××అబ్దుల్ బాసిత్, నూరుద్దీన్, శ్రీనివాస్, రాధాకృష్ణ, రేణుక, మరియు యాదయ్య లను విద్యార్థులు శాలువాలతో కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ.. అప్పుడు అల్లరి పిల్లలు గా ఉన్న విద్యార్థులు, నేడు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి గౌరవించడం గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

**చిన్ననాటి ఆటపాటల సందడి**

వయసు పెరిగినా, హోదాలు మారినా.. స్నేహితుల మధ్య ఆనాటి చిన్నపిల్లల మనస్తత్వమే కనిపించింది. తాము చదువుకున్న రోజుల్లో ఆడుకున్న ఆటలను ఆడుతూ, ఆ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ అందరూ ఉత్సాహంగా గడిపారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడి, ఉన్నత ఉద్యోగ బాధ్యతల్లో ఉన్నప్పటికీ, అందరూ మళ్లీ విద్యార్థులుగా మారి ఆ రోజంతా గడిపారు.

**పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో అజీమ్, వెంకటేశ్వర్ రెడ్డి, కొండల్, శ్రీను,నాగరాజు గోవర్ధన్ రెడ్డి, రమేష్, రాము శేఖర్ రవిసైదులు ఇద్ర అన్నపూర్ణ అనిత విజయలక్ష్మితో పాటు నాటి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులందరూ పాల్గొన్నారు. సుమారు 20 ఏళ్ల తర్వాత కలుసుకోవడం పట్ల అందరూ హర్షం వ్యక్తం

# కనులపండుగగా కళావాహన కార్యక్రమం

- ఆలయ జీర్ణోద్ధరణకు అనుజ్ఞ పొందిన వైదిక బృందం
- చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో పూజలు
- రామాలయ చరిత్రలో 72 మూర్తులకు ఒకేసారి కళావాహన
- ఉపాలయాలు తొలగింపుకు రంగం సిద్ధం



భద్రాచలం ఏప్రిల్ 26 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- దక్షిణ అయోధ్యగా బాసిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఆదివారం ఆలయ జీర్ణోద్ధరణ పనులలో భాగంగా నిర్వహించిన కళావాహన కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. ఉదయం ఆలయంలో సుప్రభాత సేవ అనంతరం మూలమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది నుంచి 30 తీర్థ బిందెలతో జలాలను తీసుకొచ్చి, చుట్టు 15 ఉపాలయాలతో పాటు ఉత్తర, దక్షిణ, తూర్పు గోపురాల వద్ద హోమగుండాలను ఏర్పాటు చేసి వైదిక బృందం ప్రత్యేక స్నపనం, జీర్ణోద్ధరణకు అనుజ్ఞ తీసుకున్నారు. ఈ సమయంలో విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జీర్ణోద్ధరణ అనుజ్ఞ కార్యక్రమం చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలో నిర్వహించగా.. చుట్టు ఆలయాలతో పాటు లక్ష్మీతాయారు అమ్మవారి ఆలయాల్లో హారతి సమర్పించారు. అలాగే జీర్ణోద్ధరణకు సంబంధించిన పూజా క్రతువు సాగింది. ఈ నేపథ్యంలో ఆలయం చుట్టూ ఉన్న ఆలయాల్లో దేవతామూర్తులకు ఒకేసారి కళావాహన నిర్వహించి జీర్ణోద్ధరణకు అనుగ్రహ తీసుకొని వాటిని భద్రపరిచే కార్యక్రమంను ఆదివారం నుండి ప్రారంభించారు. ఆలయం ప్రాంగణంలోని లక్ష్మీ తయారు అమ్మవారు గోదాదేవి అమ్మవారు దేవతామూర్తులను ప్రధాన ఆలయంలో ప్రత్యేక వేదికలపై ఏర్పాటు చేసి భద్రపరిచి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. చుట్టూ 15 ఉపాలయాల్లో ఉన్న 72 దేవతామూర్తులను రంగనాయకుల గుట్టపై ఉన్న జ్ఞాన మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాలయంలో భద్రపరచు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో యాదగిరిగుట్ట సింహాచలం ధర్మపురి ఆలయాల నుంచి వచ్చిన పాంచరాత్రగమ పండితుల నుంచి జీర్ణోద్ధరణ అనుగ్రహ తీసుకోని 70 వేద రుత్విక్కులతో సాంప్రదాయ బద్ధంగా వైదిక కార్యక్రమాలు నిర్వహించి దేవతామూర్తులను ప్రధాన ఆలయం నుండి బాలాలయానికి తరలింపు మొదలుపెట్టారు. కళావాహన కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో ఆలయంలో భక్తులకు దర్శనాలను నిలిపివేసారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం రామాలయం అభివృద్ధి కోసం మొత్తం 586 కోట్లు రూపాయలు కేటాయించగా ఇందులో తొలి విడతగా 351 కోట్లు తో ఆలయ విస్తరణ అభివృద్ధి పనులతో పాటు గోదావరి స్నాన ఘట్టాల అభివృద్ధి పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా ఆలయ ప్రాంగణం లోని చుట్టూ ప్రాకారాలను, ఆలయాలను మరింతగా విస్తరించనున్నారు. దక్షిణం, ఉత్తరం, తూర్పు వైపు నుండి విస్తరణ పనులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,ఆలయ ఈవో కె దామోదర్ రావు దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీను, వైదిక బృందం తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

యాదాద్రి, కరస్పాండెంట్ ఏప్రిల్ 26 (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున వాసవి మాతా జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , మరియు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ధనంజనేయులు , ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు జ్యోతి ప్రజ్వలన గావించి, పూల మాలతో అమ్మ వారికీ పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాల అభ్యర్థన మేరకు, వాసవీ మాత జయంతిని (వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి జయంతి) రాష్ట్ర పండుగగా గుర్తించిందని. ఈ నిర్ణయంతో 26 ఏప్రిల్ 2026న తెలంగాణవ్యాప్తంగా ఉన్న వాసవి దేవాలయాలు, ఆర్యవైశ్య సత్రాలలో ప్రభుత్వ లాంఛనాలతో వేడుకలు జరగుతున్నాయని అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే. ధనంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఏటా 'వైశాఖ శుక్ల పక్ష దశమి' రోజున వాసవీ మాత జయంతి అని దీనిలో భాగంగా ఈ సంవత్సరం వాసవీ మాత పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వాసవి సంఘం అధ్యక్షుడు మహేష్ , జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, వాసవి సంఘం రీజినల్ సెక్రటరీ రమేష్, వాసవి సంఘం సెక్రటరీ హనుమంతరావు వాసవి మెంబర్లు మనోహర్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, సోమన్న, రాజేందర్, కార్యాలయ సిబ్బంది మురళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఖమ్మం 43వ డివిజన్‌లో భారీ ఉచిత వైద్య శిబిరం

ఖమ్మం, ఏప్రిల్ 26 (జనంసాక్షి)

ఖమ్మం నగరంలోని 43వ డివిజన్‌లో యూత్ నాయకులు సంతోష్, దినేష్, దిలీప్‌ల ఆధ్వర్యంలో సాయిరాం గ్యాస్ట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో భారీ ఎత్తున ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, వందలాది మంది తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ప్రయోజనం పొందారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ భక్తుల మురళి ప్రసాద్, ప్రముఖ వైద్యులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. వైద్య శిబిరంలో రోగులకు పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, డాక్టర్ జంగాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఇంత పెద్ద స్థాయిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఖమ్మం నగర ప్రజలకు హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్న సాయిరాం గ్యాస్ట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలు ప్రశంసనీయమని తెలిపారు.పేద ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని, ఖమ్మం నగరంలోని ప్రతి డివిజన్‌లో కూడా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు. అనంతరం డాక్టర్ జంగాల సునీల్ కుమార్‌ను సేవా భావంతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ బుర్రి వినయ్, యూత్ నాయకుడు మాటేటి కిరణ్, పార్టీ నాయకులు పిడతల రామ్మూర్తి, మోబిన్, కోడి వీరబాబు, పోలే పొంగు వెంకట్ తదితరులు, వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):

వాసవి మాతా చేసిన ప్రాణత్యాగాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు.జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కలెక్టరేట్ లో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పర్యాటక అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారి త్యాగాన్ని గుర్తించి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆర్యవైశ్యులకు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం తమదని, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించేందుకు సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్ గా మొరిశెట్టి నివేదితను నిలబెట్టిందని తెలిపారు.వచ్చే సంవత్సరం పెద్ద ఎత్తున నిర్వహించుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.వాసవి మాతా స్ఫూర్తితో అహింస మార్గంలో ధర్మబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలిపేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి కట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్యవైశ్య సంఘం తరుపున శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుక లను నిర్వహిస్తుందని, ప్రభుత్వ ఆదేశాలతో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వ హించినట్లు తెలిపారు. సమాజం లో మంచి దిశ, అహింస, ధర్మం వంటి మార్గలను చూపిస్తూ సమాజంలో హక్కులు చూపించే మార్గాన్ని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు చూపించారని, ఆ మార్గాన్ని నమ్మి ఆర్యవైశ్యులు ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు.వచ్చే తరానికి ఆర్యవైశ్యుల విధానాలను తెలియ జేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆర్యవైశ్యులు క్రమశిక్షణ బద్ధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, సమాజంలో చైతన్యం, సమా నత్వం, హక్కులు, విద్య, వైద్యం అందే విధంగా పాలు పంచుకోవడం అభినందనీయమని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది మాట్లాడుతూ వాసవి అమ్మవారి ముద్దుబిడ్డగా పుట్టడం తన అదృష్టమని, అమ్మవారు చూపించిన అహింస, ధర్మం, శాంతి మార్గాలలో నడవాలని అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీసీ సభ్యులు





రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, సంక్షేమ అధికారి కె.నరసింహారావు, యువజన సంక్షేమ అధికారి వెంకట్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు, కోశాధికారి లక్ష్మీకాంత్, పట్టణ అధ్యక్షుడు మంచాల రంగయ్య, కార్యదర్శి కలకోట లక్ష్మయ్య, బండారు రాజా, తోట శ్యాం ప్రసాద్, బచ్చు పురుషోత్తం, తల్లాడ చందన్, గోపారపు రాజు, శ్రీరంగం రాము, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే మా ప్రాధాన్యత: సర్పంచ్ కిలారు మనోహర్ బాబు

**చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో చింతకాని మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం**

**ఏ చిన్న లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడం అలవాటు చేసుకోవాలి: సర్పంచ్ మనోహర్**





**చింతకాని , ఏప్రిల్ 26 (జనంసాక్షి)**
చింతకాని గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో ఆర్కా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల బృందం చేత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో చెవి, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధులు, థైరాయిడ్, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు జనరల్ ఫిజిషియన్ సేవలు అందించారు. అలాగే వైరల్ ఫీవర్, ఫుడ్ పాయిజనింగ్, అస్తమా, దగ్గు, రక్తహీనత వంటి వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. గ్రామం నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. వైద్యులు రోగులకు తగిన సూచనలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామా సర్పంచ్ మనోహర్ మాట్లాడుతూ మన గ్రామ ప్రజల ఆరోగ్యం మా బాధ్యతగా భావిస్తున్నాము. గ్రామాల్లో చాలా మంది చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ పెద్ద సమస్యలుగా మార్చుకుంటున్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండటానికి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాము అని ఆర్కా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల సహకారంతో పలు రకాల పరీక్షలు ఒకే చోట అందించడం చాలా సంతోష కరం ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు ఇది ఎంతో ఉపయోగపడింది. గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలి. ఏ చిన్న లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడం అలవాటు చేసుకోవాలి. భవిష్యత్తు లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తాము అని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య బృందానికి, గ్రామ ప్రజలకు, నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ ఆర్. రవికుమార్, డాక్టర్ తక్కెళ్ళపల్లి దుశ్యాంతరావు, డాక్టర్ కృష్ణ సాగర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, వార్డు సభ్యులు పొనుగోటి బాబు, గంధసిరి లలిత, గ్రామపంచాయతీ సిబ్బంది మనోహర్ బాబు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ సీతాలమ్మ సమేత మడిలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**ఖమ్మం రూరల్,ఏప్రిల్ 26 (జనంసాక్షి):**
మండల పరిధిలో ని తల్లపాండు గ్రామంలో నూతనంగా శ్రీశ్రీశ్రీ సీతాలమ్మ సమేత మడిలేశ్వర, ఈదమ్మ అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా నూతన విగ్రహాలను గ్రామంలో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో రజక సంఘం కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## భువనగిరి యువతకు బంపర్ ఛాన్స్



కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు 20కి పైగా సంస్థలు పాల్గొని 3500కి పైగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, ఇంజనీరింగ్ తో పాటు ఇతర టెక్నికల్ అర్హతలు కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని పేర్కొన్నారు. ఎంపికైన వారికి అర్హతలు, నైపుణ్యాల ఆధారంగా నెలకు రూ. 12 వేల నుంచి రూ. 40 వేల వరకు వేతనం లభించే అవకాశం ఉందన్నారు.యువత స్వయం ఆధారితంగా ఎదగాలంటే ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ జాబ్ మేళా ద్వారా వేలాది మంది యువతకు నేరుగా ఉద్యోగాలు లభించే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు.అభ్యర్థులు తమ రిజ్యూమ్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యార్హతల సర్టిఫికెట్లు తీసుకురావాలని సూచించారు. ముందస్తు నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్, మున్సిపల్ చైర్మన్, సీనియర్ నాయకులు, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.చివరిగా భువనగిరి నియోజకవర్గ యువత భారీ సంఖ్యలో పాల్గొని ఈ మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.



## స్వీయ కథా రచన పోటీల్లో శ్రీ ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

**చింతకాని , ఏప్రిల్ 26(జనంసాక్షి)**
తెలంగాణ సాహిత్య అకాడమీ– ఖమ్మం ట్రస్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కథా కార్యశాల స్వీయ కథా రచన పోటీల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన ముగ్గురు విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచారు. జిల్లాస్థాయిలో విద్యార్థుల్లో సృజనాత్మక కథారచనకు సంబంధించిన మెలుకువలు నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఖమ్మంలో శని, ఆదివారాల్లో నిర్వహించారు. ఈ స్వీయ కథా రచన పోటీల్లో జిల్లాలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన విద్యార్థులు నున్నా రుషిత, మోదుగుల హాసిని, కణతాల సాయి వర్షిని ఈ కథ రచన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విజేతలు ప్రముఖ కథా రచయిత నామిని సుబ్రమణ్యం నాయుడు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, ప్రముఖ విద్యావేత్త, ఫెమా రాష్ట్ర కన్వీనర్ మువ్వ శ్రీనివాసరావు, ఐవీ రమణారావు చేతుల మీదుగా విద్యార్థులు ప్రతిభా పురస్కారం, బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బోడేపుడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం



**జనం సాక్షి /ఆలేరు ఏప్రిల్ 26**
తెలంగాణ రాష్ట్రంలో కానీ విని ఎరుగని రీతిలో ఆర్టీసీ కార్మికులకు శుభవార్త తెలుపడం తో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్ర టానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్,వైస్ ఛైర్మన్ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఎజాస్, ఐ ఎన్ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్,వట్టిపల్లి శ్రీనివాస్,ముదిగొండ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి



**మేళ్లచెరువు (జనంసాక్షి)**
మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాసవి అమ్మవారికి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి పూజ, అమ్మవారికి కుంకుమ పూజ, వాసవి అమ్మవారి గీతాలాపన, అమ్మవారి అష్టోత్తర శతనామావళి, పూజలతో పాటు తీర్థ ప్రసాద వినియోగం ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి రోజును అధికారిక పండుగగా గుర్తించడం పట్ల అక్కడికి వచ్చిన వైశ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు వరగాని నాగరాజు, అధిక సంఖ్యలో ఆర్యవైశ్య పురుషులు,మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేస్తే ఉపేక్షించేది లేదు :సర్పంచ్ పృథ్వి

**వలిగొండ, ఏప్రిల్ 26 (జనంసాక్షి)**
మండలంలోని గోప రాజు పల్లి గ్రామంలో మార్కెట్ ఇన్చార్జిల మధ్య ఘర్షణలు తలెత్తి కొనుగోలు ప్రక్రియలో అలసత్వం వహిస్తున్నారనడం పచ్చి అబద్ధం ఇది సిపిఐ యొక్క విశ్వసనీయతకు దిగజారుడుతనానికి నిదర్శనం అని గ్రామ సర్పంచ్ సలిగంజి పృద్వి అన్నారు. గ్రామంలో సిపిఐ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పైతప్పుడు ఆరోపణ చేయడం సరైన విధానం కాదని ఇలాంటి ఆరోపణ మరోసారి చేస్తే ఉపేక్షించేది లేదని ఆయన ధ్వజంఎత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాత ప్రభుత్వమని రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామని వడ్లు కొనుగోలు ప్రక్రియ రేపటి నుండి ప్రారంభం అవుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.



# హార్ట్ ఫుల్ నెస్ అనేది హృదయంపై ధ్యానం:టి వి రమణ

## మానసిక ఒత్తిడి తగ్గించి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచుతుంది..



**మణుగూరు, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** హార్ట్ ఫుల్ నెస్ డిస్టిక్ కో ఆర్డినేటర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్సంగ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ బి ఆర్ రమణ, బి ఆర్ ప్రదీప్ ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రసంగించారు. ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, ఆత్మ నియంత్రణతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. నేటి ఒత్తిడి భరిత జీవితంలో ఆధ్యాత్మిక సాధన ఎంతో అవసరమని, ధ్యానం మనిషిని మంచి మార్గంలో నడిపిస్తుందని పేర్కొన్నారు. ఒకరు ఇంకొకరికి సంజాయిషీ చెప్పనవసరం లేదు మొదట మన హృదయాన్ని సక్రమ మార్గంలో పెట్టుకుంటే చాలు ఇతరుల నుంచి ఏమి ఆశించకున్న మనం కోరుకున్నది చేసే సేవే రూపంలో మనకు రక్షణ ఇస్తోంది. ఒక హృదయం ఇంకో హృదయం మాట్లాడినప్పుడే ధ్యానం సంపూర్ణత వస్తోందని అన్నారు. అనంతరం గత 15 సంవత్సరాలుగా ధ్యాన కార్యక్రమంలో సేవకురాలుగా పనిచేస్తూ ఉద్యోగ రీత్యా పదవి విరమణ పొందిన సతీష్ రాజశ్రీ దంపతులను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే జోనల్ కోఆర్డినేటర్ బి ఆర్ రమణ, బి ఆర్ ప్రదీప్ ,బి శ్రీనివాస్ (సౌత్ డి సి) శాలువుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బాలకృష్ణ ,శ్రీనివాస్, ఎస్ ఓ టు జి ఎం శ్రీనివాస్ చారి, వాలంటీర్లు, సాధకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సత్సంగాన్ని విజయవంతం చేశారు.

# మేకల తండాలో విషాదం

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :** మండల పరిధిలోని మేకల తండా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బానోత్ వీరమ్మ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మరణించారు. స్థానికుల వివరాల ప్రకారం, ఇంట్లో ఉన్న సజ్జాపై (పైకప్పు భాగం) వస్తువులను సర్దుతుండగా ఆకస్మికంగా విద్యుత్ ప్రవాహం వచ్చింది. ఈ షార్ట్ సర్క్యూట్ కారణంగా సజ్జాకు విద్యుత్ చేరడంతో, బానోత్ వీరమ్మకు తీవ్రమైన విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే స్పందించి ఈ ఘటనపై విచారణ చేపట్టాలని కోరుతున్నారు.



# ఘనంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

**చంద్రుగొండ,ఏప్రిల్ 26( జనంసాక్షి):** శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 333వ ఆరాధన మహోత్సవం చంద్రుగొండ మండలంలోని అయ్యన్నపాలెంలో గల త్రిమూర్తుల దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నాడు భవిష్యత్తు వర్తమాన కాలం కాలజ్ఞానం తెలియజేసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి అని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వారాధి సత్యనారాయణ తెలిపారు. శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి డు చెప్పినట్లుగా నేడు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వారాధి రామాచారి రామడుగు వెంకటాచారి కృష్ణమాచారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రింగు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం కి వినతి పత్రం

**బోనకల్ ,ఏప్రిల్ 26 ( జనంసాక్షి):** శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా ఆదివారం బోనకల్ మండల కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క విచ్చేసి శ్రీవాసవి అమ్మవారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ వాసవి అమ్మవారి జయంతి రోజుని ప్రభుత్వం అధికారిక పండగగా ప్రకటించుటకు కృషిచేసిన ఉపముఖ్యమంత్రి కి బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం బోనకల్ సినిమా హాల్ సెంటర్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అక్కడ రింగు ఏర్పాటు చేయవలసిందిగా అనుమోలు వెంకటేశ్వర్లు ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ఈ సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు.






## విఎం బంజర్ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు

# మజ్జిగ వితరణ కేంద్రం ఏర్పాటు

**పెనుబల్లిఏప్రిల్ 26 (జనంసాక్షి)** ఎండలు తీవ్ర రూపందాలుస్తున్న నేపథ్యంలో ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం పెనుబల్లి మండలంకమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం వి ఎం బంజర్ బస్టాండ్ ఆవరణలో మజ్జిగ వితరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మజ్జిగ కేంద్రాన్ని సీనియర్ నాయకులు మోరంపూడి బాబురావు ప్రారంభించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల కోసం మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు కమ్మ సేవా సంఘం సభ్యులు తెలిపారు. జూన్ ఆరంభం వరకు మజ్జిగ కేంద్రం నిర్వహిస్తామన్నారు. తొలిరోజు మజ్జిగ దాత వి ఎం బంజర్ ఉపసర్పంచ్ తాళ్లూరు రవి కృష్ణకుమారి దంపతులు అందజేశారు. కార్యక్రమంలో ముత్తం సత్యనారాయణ, చింతనిప్పు సత్యనారాయణ, అనుమోలు సాంబశివరావు, చీకటి శ్రమనరసింహారావు, పొట్రూ వెంకటేశ్వరరావు, వివి రామారావు, పొన్నగంటి వినాయక ప్రసాద్, గోగినేని రమేష్, దీవెల మంగపతి రావు, ఎలమర్తి శ్రీనివాసరావు, తాళ్లూరు శేఖర్రావు, వి ఎం బంజర్ సర్పంచ్ భూక్య ప్రసాద్, మాల మహానాడు జాతీయ నాయకులు మేకతోట్టి కాంతయ్య, వంగా గిరిజపతి, మిట్టపల్లి కిరణ్ కుమార్, కారుమంచి ఆనంద్, సిపిఎం నాయకులు చిట్టి మోదుల కృష్ణయ్య, చలమాల విట్టల్ రావు, వాకలపూడి శ్రీరామమూర్తి, సుంకర సత్యనారాయణ, కొప్పుల గోవిందరావు, కోమటి ప్రసాద్ పాల్గొన్నారు.




## గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# చలివేంద్రం ప్రారంభం..

**చండూరు, ఏప్రిల్ 26 (జనంసాక్షి)** ఆదివారం నాడు చండూరు లోనే వాటర్ ట్యాంక్ సెంటర్ నందు గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రమును కోడి బ్రదర్స్ ప్రారంభించారు. అనంతరం చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుండి చండూరు పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ప్రతినెల నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు... సామాజిక అవసరాల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తుందని తెలిపారు. ఎండలు మండిపోతున్న తరుణంలో బాటసారులకు, ప్రయాణికులకు చల్లని సురక్షితమైన నీటిని అందించడం మాకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, బుషిపాక వాసు, కటకం రమేష్, కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య సాగర్, ఖలీల్, షరీఫ్ , మొగుదాల వెంకన్న, కారింగు రామ్మూర్తి, పున్న ధర్మేందర్, భీమనపల్లి శేఖర్, ఐతరాజు మల్లేష్, పందుల సత్యం, బోడ వెంకటేశం, గజ్జల కృష్ణారెడ్డి, బ్యాట్ వెంకన్న, సంగెపు శ్రీనివాసులు, సరికొండ వెంకన్న, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ స్టడీ సర్కిల్లో పాఠం బోధిస్తున్న పొన్నం





**బోనకల్, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం ఆఫీసు నందు ఆదివారం కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది. ఈ స్టడీ సర్కిల్ లో సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు "మే డే" విశిష్టత గురించి పాఠం బోధించారు. 1948 లో కారల్ మార్క్స్ రాసిన కమ్యూనిస్టు మేనిఫెస్టోలో మొదటి పదం "ప్రతి సమాజ చరిత్ర వర్గ పోరాటాల చరిత్ర" అని, చివరి పదం "ప్రపంచ కార్మికుల్లారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అని ఆనాడే చెప్పారని. కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగా 8 గంటల పని దినం వచ్చిందని ఆరోజు గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1వ తారీకు ప్రపంచ కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నామని పాఠంబోధించారు. ఈ క్లాస్ కి పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, కూచిపూడి మురళి, గుగులోతు నరేష్, సిఐటియు నాయకులు బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పచారి, పార్టీ సీనియర్ నాయకులు చలమల హరి కిషన్ రావు, బొప్పాల రమేష్, చేపూరి వెంకటేశ్వర్లు, కంసాని సూర్యప్రకాశ్రావు, గద్దె రామారావు, కుక్కల కోటేశ్వరరావు, బిల్లా విశ్వనాథం తదితరులు హాజరయ్యారు.




### పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికతో

# నిర్మల పాఠశాలలో సందడి

**హాలియా, ఏప్రిల్ 26 జనంసాక్షి:** హాలియాలోని నిర్మల ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందభరిత వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. పూర్వ విద్యార్థులు తమ విద్యా దశలో ఎదురైన అనుభవాలను పంచుకుంటూ, గురువుల సేవలను స్మరించుకున్నారు. పాఠశాలలో నేర్చుకున్న విలువలు తమ జీవిత విజయాలకు పునాది అయ్యాయని పలువురు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సాంస్కృతిక కార్యక్రమాలు, స్మృతిచిహ్నాల ప్రదానం, పాత మిత్రుల పరిచయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణంతా ఉత్సాహంతో కళకళలాడింది. పూర్వ విద్యార్థుల సమ్మేళనం విద్యాసంస్థతో ఉన్న అనుబంధాన్ని మరింత బలపరిచిందని, ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని పాల్గొన్నవారు కోరారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో అందరూ ఆనందోత్సాహాలతో వీడ్కోలు పలికారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు

# ఇబ్బంది లేకుండా చూడాలి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

**అడ్డగూడూర్/ఏప్రిల్ 26(జనంసాక్షి)**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు అన్నారు . ఆదివారం మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్వహించే కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి 17% శాతం మ్యాచరు వచ్చే విధంగా ఆరబెట్టాలన్నారు. సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పడినట్టు నుంచి సన్న బియ్యం పంపిణీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, కొత్త రేషన్ కార్డులు,మహిళలకు ఉచితపస్ ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలు అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం గట్టు సింగారం గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధి దారులైన ఈదుల దుర్గమ్మ– రాములు,కూరెల్లి ధనలక్ష్మి –సంపత్ ల నూతన గృహాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుతుల ఉపేంద్ర నాగరాజు, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి,ఎంపీడీవో శంకరయ్య, ఏఓ పాండురంగ చారి, ఏఈ గోపి, ఏఈఓ నవనీత,ఏపిఎం కళావతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి , వెల్దేవి సర్పంచ్ రాచకొండ రమేష్, రేపాక(డి)సర్పంచ్ ముక్కామల శ్రీకాంత్, ఆజింపేట సర్పంచ్ కన్నబోయిన లింగస్వామి, గట్టు సింగారం ఉపసర్పంచ్ చెరుకు నరసింహ,వల్లభట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు, పూజల నరసయ్య,సీసీ ప్రసాద్,మహిళ సమాఖ్య అధ్యక్షురాలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కుక్కడం హైవేపై నరకం డ్రైనేజీ నీటిలోనే ప్రయాణం

### సర్వీస్ రోడ్డు మరిచారా? లేక నిధులు మింగేశారా?

### టోల్ వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రయాణికుల ఇబ్బందులపై లేదా?



**మాడుగులపల్లి, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అసంబద్ధ పనుల వల్ల మాడుగులపల్లి మండలంలోని కుక్కడం గ్రామ సమీపంలో హైవే రోడ్డు నరకాన్ని తలపిస్తోంది హైవే నిర్మాణం చేపట్టిన సమయంలో డ్రైనేజీ కాలువలు తీసిన నిర్వాహకులు, ప్రజలు నడవడానికి అవసరమైన సర్వీస్ రోడ్డునునిర్మించడం పూర్తిగా విస్మరించారు దీనివల్ల డ్రైనేజీ నీరంతా రోడ్డుపైనే నిలిచి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత కొద్ది రోజులుగా కుక్కడం హైవే వద్ద డ్రైనేజీ నీరు ఏరులై పారుతోంది సర్వీస్ రోడ్డు లేకపోవడంతో స్థానికులు, ద్విచక్ర వాహనదారులు ఈ మురికి నీటిలోనే వెళ్లాల్సి వస్తోంది వాహనాలు వెళ్లేటప్పుడు ఆ మురికి నీరు ఒంటిపై పడుతుండటంతో పాదచారులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఛీదరించుకుంటున్నారు మురికి నీరు నిల్వ ఉండటంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రయాణికుల నుంచి ముక్కుపిండి టోల్ వసూలు చేస్తున్న నిర్వాహకులకు, రోడ్డుపై ఉన్న ఈ సమస్యలు మాత్రం కనబడటం లేదు లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్నా, కనీస సౌకర్యాలు కల్పించడంలో టోల్ ప్లాజా యాజమాన్యం ఘోరంగా విఫలమైంది సర్వీస్ రోడ్డు నిర్మాణాన్ని ఎందుకు మధ్యలోనే వదిలేశారో సమాధానం చెప్పే నాథుడే కరువయ్యారు. ఈ సమస్యపై అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది ప్రజాప్రతినిధులు కూడా ఈ ఇబ్బందులను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే ఈ డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్డు, డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో హైవేపై రాస్తారోకో చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# మోత్కూర్‌లో ఘనంగా వివాహ వేడుక

### ఎమ్మెల్యే మందుల సామేలు ఆశీర్వాదాలు



**మోత్కూరు ఏప్రిల్ 26 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఆల్ఆన్ గార్డెన్‌లో బూడిద ఈశ్వర్ లాస్యల వివాహ వేడుక శుభముహూర్తంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ, దాంపత్య జీవితం పరస్పర గౌరవం, ప్రేమ, సహనంతో ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ పెద్దల ఆశీస్సులతో కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

# టోల్ నిర్వాహకుల నిర్లక్ష్యం తప్పిన భారీ ప్రమాదం

### ○డివైడర్ ఎక్కిన డీసీఎం త్రుటిలో ప్రాణాపాయం తప్పిన వాహనదారులు

### ○వసూళ్లపై ఉన్న శ్రద్ధ భద్రతపై ఏది? ○సర్వీస్ రోడ్డు లేక నిత్యం ప్రమాదాలు



**మాడుగులపల్లి ఏప్రిల్ 26 (జనంసాక్షి):** మాడుగులపల్లి మండల కేంద్రంలో నామ్ ఎక్స్ప్రెస్ టోల్ ప్లాజా నిర్వాహకుల మొండివైఖరి ప్రయాణీకుల ప్రాణాల మీదకు వస్తోంది టోల్ ప్లాజాకు కేవలం అర కిలోమీటర్ దూరంలో ఉన్న మాడుగులపల్లి గ్రామ సమీపంలో సర్వీస్ రోడ్డు లేకపోవడంతో ఆదివారం మరో ప్రమాదం చోటుచేసుకుంది వేగంగా వస్తున్న ఒక డీసీఎం వాహనం అదుపు తప్పి డివైడర్ ఎక్కగా, వెనుకనే వస్తున్న లారీ పక్కకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో వాహనాలు దెబ్బతిన్నప్పటికీ, ఎవరికీ గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. నామ్ ఎక్స్ప్రెస్ హైవేపై రాకపోకలు సాగించే వాహనాల నుండి టోల్ రూపంలో భారీగా వసూలు చేస్తున్న నిర్వాహకులు, నిబంధనల ప్రకారం నిర్మించాల్సిన సర్వీస్ రోడ్లను మాత్రం గాలికి వదిలేశారు మాడుగులపల్లి గ్రామస్తులు హైవేపైకి రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోంది సర్వీస్ రోడ్డు లేక నేరుగా ప్రధాన రహదారిపైకి వాహనాలు వస్తుండటంతో, హైవేపై వేగంగా వచ్చే వాహనాలు వాటిని తప్పించబోయి అదుపు తప్పుతున్నాయి. నేడు జరిగిన డీసీఎం ప్రమాదమే దీనికి నిలువుటద్దం ఈ ప్రమాదకరమైన పరిస్థితిపై గతంలో అనేకసార్లు వార్తా కథనాలు వెలువడినప్పటికీ, అటు ప్రభుత్వ అధికారులు గానీ, ఇటు నామ్ ఎక్స్ప్రెస్ యాజమాన్యం గానీ కనీసం స్పందించకపోవడం గమనార్హం అధికారులు ఇంతటి నిర్లక్ష్యం ప్రదర్శించడం వెనుక ఉన్న మర్మమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నామ్ ఎక్స్ప్రెస్ యాజమాన్యంతో మాట్లాడి, వెంటనే మాడుగులపల్లి వద్ద సర్వీస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలి లేనిపక్షంలో మండల ప్రజలందరినీ ఏకం చేసి టోల్ ప్లాజాను దిగ్బంధిస్తామని స్థానిక నాయకులు గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## సీఎం సహాయ నిధి
# నిరుపేదలకు వరం


### అజ్జిలాపురం వాసికి గుండె శస్త్రచికిత్స కోసం రూ.2 లక్షల ఎల్ ఓసి మంజూరు

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో మంజూరు అయిన చెక్కు అందజేత

**మర్రిగూడ, ఏప్రిల్ 26 (జనంసాక్షి)**

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిట వరంగా మారిందని అజ్జిలాపురం కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం అజ్జిలాపురం గ్రామానికి చెందిన బరిగేల బుగ్గయ్య గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమైన స్థితిలో ఉన్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ గారి చొరవతో, ఎమ్మెల్యే గారి సిఫారసుతో సీఎం సహాయ నిధి నుండి రూ. 2,00,000/ ఎల్ ఓ సి మంజూరైంది.ఆదివారం ఎలిమినేటి సత్తిరెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడు బరిగేల బుగ్గయ్యకు ఎల్ఓసి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ, "పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. సీఎం సహాయ నిధి ద్వారా ఎంతోమంది ప్రాణాలు నిలబడుతున్నాయి. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి




VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.4994/CMRF-LOC/2026, Dated:22-04-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI RAJGOPAL REDDY KOMATIREDDY, MLA -

ఎప్పటికప్పుడు స్పందించి పేదలను ఆదుకుంటున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఏడుదొడ్ల విష్ణువర్ధన్ రెడ్డి, కాపర్తి రవి, చేగోజ్ వెంకటాచారి, బరిగల గిరి, జిట్ట నవీన్, మెగావత్ జగన్, పందుల అర్జున్, అలవాల శ్రీశైలం, పందుల ముత్తులింగం, బరిగల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## గౌస్‌కొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### మధ్యవర్తులు లేకుండా ధాన్యం విక్రయించాలి

### సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (జనంసాక్షి):**

మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్, ఉప సర్పంచ్ వాకిటి బాల్‌రెడ్డి, డైరెక్టర్ కుక్క దానయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ సరైన మద్దతు ధర అందించేందుకు కృషి చేస్తోందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మర్రి పాండు రెడ్డి, వాకిటి నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లింగాల శంకర్, మర్రి మల్లారెడ్డి, దోసపాటి అంజయ్య, రవి, కందాడి గోవర్ధన్ రెడ్డి, దుబ్బాక శంకర్, శ్రీశైలం, చెక్క వెంకటేష్, కందుకూరి బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



## హాలియాలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు

**హాలియా,ఏప్రిల్ 27 (జనంసాక్షి)**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా హాలియా రామాలయంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంగా కుంకుమార్చన పూజ ఘనంగా జరిగింది. ఆర్యవైశ్య మహిళలు మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులు భక్తిభావంతో పాల్గొన్నారు.తరువాత సాగర్ రోడ్డు చీదల్ల లింగయ్య షాపు ముందు అనుముల ఆర్యవైశ్య సంఘం, అనుముల యువజన ఆర్యవైశ్య సంఘం, హాలియా ఆర్యవైశ్య సంఘం, హాలియా యువజన ఆర్యవైశ్య సంఘం, హాలియా గ్రేటర్ వాసవి క్లబ్, హాలియా వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు ప్రసాద వితరణ చేశారు. అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా పొట్టుముత్తు, వెంకన్న చల్లటి మజ్జిగను భక్తులకు పంచారు.ఈ కార్యక్రమంలో హాలియా 5వ వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి, కర్ణ సాగర్, అనుముల మండల అధ్యక్షుడు పోలా సైదులు, అనుముల యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకన్న, హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్, హాలియా పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు సతీష్, హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కేస శేఖర్, హాలియా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పాంపాటి నిర్మలాదేవి, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ గందే మహేష్, జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కొండూరు శోభన్ బాబు, చీదళ్ల శ్రీకాంత్, వాసవి క్లబ్ ఆర్ఎస్ కుక్కడపు ఝాన్సీ లక్ష్మి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, అనుముల మండల ఆర్యవైశ్య సభ్యులు, వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పార్టీకి బండారు ప్రకాష్ రెడ్డి రాజీనామా

### తనను టార్గెట్ చేశారని ఆరోపణ

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (జనంసాక్షి):**



కాంగ్రెస్ పార్టీకి తాను రాజీనామా చేస్తున్నట్లు బండారు ప్రకాష్ రెడ్డి ప్రకటించారు. కొంతమంది నాయకులు తనను ఎలాగైనా సస్పెండ్ చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత 10 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడ్డానని, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో తన సేవలను వినియోగించు కున్నారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కో-ఆప్షన్ సభ్యత్వం అడిగినందుకే తనను టార్గెట్ చేశారని అన్నారు. పార్టీ తనకు ఏమీ ఇవ్వలేదని, తానే పార్టీ కోసం పనిచేశానని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.



## వాసవి మాత ఆలయ నిర్మాణంలో ఆర్యవైశ్యులు భాగస్వాములు కావాలి

### వాసవి మాత ట్రస్ట్ సభ్యులు, ఈగ దయాకర్ గుప్తా

**తుంగతుర్తి ఏప్రిల్ 27 (జనంసాక్షి)**

తుంగతుర్తి మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణంలో ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సదాచార్ ట్రస్ట్ చైర్మన్ వాసవి మాత ట్రస్ట్ సభ్యులు ఈగ దయాకర్ గుప్త అన్నారు, ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్మించనున్న వాసవి మాత ఆలయం సమేత నగేశ్వర స్వామి, విగ్నేశ్వరుడు ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు, ఈ మేరకు వేద పండితుల మధ్య మంత్రోచ్ఛారణలతో వాసవి మాత భూమి పూజ కార్యక్రమాన్ని మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ మేరకు వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాసవి మాత ఆశీస్సులతో, భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నామని తెలిపారు. ఆలయ నిర్మాణం అయేంతవరకు ప్రతి ఒక్కరు ఐకమత్యంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న, సీనియర్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఓరుగంటి అంతయ, తాటికొండ సీతయ్య, పోలవరపు సంతోష్ ఈగల లక్ష్మయ్య శరీరాల మల్లయ్య, బుద్దా వీరన్న, మాశెట్టి వెంకన్న, గోపారపు సత్యనారాయణ, గుండా శ్రీనివాస్ బండారు నాగన్న, ఓరుగంటి సూర్య ప్రకాష్ ఓరుగంటి అశోక్, ఓరుగంటి సుభాష్, ఓరిగంటి శ్రీను, తల్లాడ చుక్కయ్య, ఈగ సోమయ్య, రామ నరసయ్య, తాళ్ల పెల్లి సత్యనారాయణ, బ్రహ్మాండపల్లి సోమయ్య , వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచుకు పెండ్లి కానుక అందజేత

వలిగొండ, ఏప్రిల్ 26( జనం సాక్షి)

మండలంలోని పహిల్మాన్ పురం గ్రామానికి చెందిన దుబ్బ లక్ష్మీబాయి అంజయ్య కుమార్తె వివాహంలో ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేట్ జంగారెడ్డి పాల్గొని పెళ్లి కానుకగా 10,000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు, తదితరు పాల్గొన్నారు.



## భువనగిరికి వెళ్లే రోడ్డుకు
# మరమ్మతులు చేపట్టాలి

### సీపీఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (జనంసాక్షి):

భూదాన్ పోచంపల్లి నుండి భువనగిరికి వెళ్లే రేవణపల్లి, పెద్ద రావులపల్లి రహదారి అధ్వానంగా మారిందని సీపీఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ అన్నారు. ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి మండలంలోని రేవణపల్లి, గౌస్‌కొండ రహదారి మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రోడ్డు పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేయడంతో గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. గుంతల్లో కంకర, డస్ట్ పోవడంతో వాహనాలు వెళ్లే సమయంలో పెద్ద ఎత్తున దుమ్ము లేచి రోడ్డు కనిపించకుండా పోతుందని, వెనుక వచ్చే ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచాల మధు, బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, ఎస్కే అలీ, ఎర్రవల్ల సాయి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చి హిందూ రాష్ట్రంగా మార్చే కుట్రలను వ్యతిరేకించాలి

## మాటూరి బాలరాజు



మోత్కూర్ ఏప్రిల్ 26 (జనంసాక్షి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ దేశంలో మతాల మధ్య విభేదాలు రేకెత్తిస్తూ, రాజ్యాంగాన్ని మార్చి హిందూ రాష్ట్ర స్థాపన లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ ప్రభుత్వ విధానాలను లౌకికవాదులు, ప్రజాస్వామ్య వాదులు మరియు ప్రజలు ఐక్యంగా వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. మోత్కూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో "భారత రాజ్యాంగం ? మనువాద సవాళ్లు" అనే అంశంపై మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న పేదరికం, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటి సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకే మతపరమైన ఉద్రిక్తతలను ప్రోత్సహిస్తూ బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. భారత రాజ్యాంగం అన్ని మతాలకు సమాన హక్కులు, న్యాయం కల్పించేలా రూపుదిద్దుకున్నదని, దేశ లౌకిక విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి మతానికి తమ ఆధ్యాత్మిక వ్యవహారాలను స్వయంగా నిర్వహించుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం వంటి నిర్ణయాలు ఒక మత వ్యవహారాలలో ఇతర మతాల జోక్యానికి దారి తీస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.దేశ లౌకిక ప్రజాస్వామ్య పునాదులను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం పదకొండేళ్ల పాలనలో ప్రజల ప్రాథమిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని, ప్రకృతి వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, టౌన్ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, రాగిబావి ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, కూరపాటి రాములు, మెతుకు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక శివాలయంలో ఓజో ఫౌండేషన్ చైర్మన్ ప్రత్యేక పూజలు



**మేళ్లచెరువు (జనంసాక్షి )**
మేళ్లచెరువు మండల కేంద్రంలోని స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో ఓజో ఫౌండేషన్ చైర్మన్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి శాస్త్ర వస్త్రాలతో ఆలయ అర్చకులు సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివుని అనుగ్రహంతో నేడు హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో తాను బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ఓజో ఫౌండేషన్ పేరిట నియోజకవర్గం లో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు యువకుల్లో మంచి పేరు పొందినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగెల్ల శంబిరెడ్డి ఆలయ అర్చకులు శివ విష్ణువర్ధన్ శర్మ. శివ ధనంజయ శర్మ. కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## పాత మిత్రుల అండ స్నేహితుడి కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయం



**మాదుగుల పల్లి , ఏప్రిల్ 26( జనంసాక్షి):**
చదువుకున్న రోజుల్లో ఆ స్నేహం దశాబ్దాలు గడిచినా చెక్కుచెదరలేదు ఆపదలో ఉన్న తోటి మిత్రుడిని చూసి ఆ స్నేహితుల మనసు తల్లడిల్లింది తామంతా ఉన్నామంటూ భరోసానిస్తూ పాత మిత్రులందరూ కలిసి మానవత్వాన్ని చాటుకున్నారు మాదుగుల పల్లి మండలం ఆగ మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 పదవ తరగతి బ్యాచ్ మిత్రుల గెట్ టు గెదర్ కార్యక్రమం ఆదివారం సుందర్ నగర్ లోని కె.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగింది ఈ కార్యక్రమం పందిరి మారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాత మిత్రులంతా ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు ఈ వేడుకలో భాగంగా తమ క్లాస్‌మేట్, ఆగ మోత్కూర్ గ్రామానికి చెందిన అండెం శ్రీరాములు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న మిత్రులందరూ స్పందించారు. వెంటనే తమ వంతు సాయంగా అందరూ కలిసి సేకరించిన 50,000 రూపాయల నగదును శ్రీరాములు కుటుంబానికి అందజేసి, అండగా ఉంటామని ధైర్యం చెప్పారు సాధారణంగా గెట్ టు గెదర్ అంటే విందు, వినోదాలకే పరిమితం అవుతుంటాయి కానీ, కష్టాల్లో ఉన్న మిత్రుడిని ఆదుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు స్నేహమంటే కేవలం కలుసుకోవడం మాత్రమే కాదు, కష్టకాలంలో తోడుండటమని వీరు నిరూపించారు ఈ కార్యక్రమంలో 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, మిత్రులు పాల్గొన్నారు.

# మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి!

○ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

○సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపు

**మోటకొండూరు, ఏప్రిల్ 26(జనంసాక్షి):**
మే 1న జరగనున్న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించే మేడే వారోత్సవాలను అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో గోసంగి పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన సిఐటియు ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న రోజే మేడే అని ఆయన గుర్తు చేశారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలు, పట్టణాల్లో భారీ ర్యాలీలు, సభలు నిర్వహించాలని శ్రేణులకు సూచించారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ, హక్కులను కాలరాస్తోందని చంద్రారెడ్డి మండిపడ్డారు. యూనియన్లు పెట్టుకునే హక్కు లేకుండా చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని చెప్పి మాట తప్పిందని విమర్శించారు. 51 జీవోను సవరించి కనీస వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా, ప్రస్తుతం పెరిగిన జనాభాకు అనుగుణంగా గ్రామ పంచాయతీలలో కొత్త కార్మికులను నియమించాలని, అందరికీ కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు బోగారం వీరస్వామి, మంగళపల్లి చంద్రకళ, బొట్ల మైసయ్య, బుట్ట లక్ష్మీనరసింహ, కొంపెల్లి ఎల్లమ్మ, మామిడికాయల సోమమ్మ, దురుసుగాని పెల్లి లక్ష్మీనరసింహ, బోలికొండ సత్తయ్య, వెంకటయ్య, దయాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ప్రణయ్ కుమార్



మునుగోడు ఏప్రిల్ 26 (జనం సాక్షి)
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పెరుమాండ్ల ప్రణయ్ కుమార్ ఉపాధ్యక్షుడిగా ముచ్చపోతుల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా బెల్లపు బాలశివరాజు,కోశాధికారిగా ముచ్చపోతుల తరుణ్,ప్రచార కార్యదర్శిగా గోలి శ్రీనివాస్,సాంస్కృతిగా కార్యదర్శిగా పెరుమాండ్ల నరసింహ,క్రీడల కార్యదర్శిగా దాసరి సాయిచందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘ కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో గాదరి శరణార్థి గోలి చెన్నకేశవులు ముచ్చపోతుల నరసింహ గోలి మారయ్య పెరుమాండ్ల ప్రమోద్ పెరుమళ్ళ రామలింగయ్య గోలి రామదాసు గంగుల చంద్రయ్య పెరుమాండ్ల లక్ష్మయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బండారు ప్రకాష్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ చర్యలు



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** పోచంపల్లి పట్టణ, మండల కార్యవర్గ అత్యవసర సమావేశం మండల ముఖ్య నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బండారు ప్రకాష్ రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ, కాంగ్రెస్ పార్టీ గౌరవం, ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నాడని నాయకులు తెలిపారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందున ఆయనను కాంగ్రెస్ పార్టీ శాశ్వత సభ్యత్వం నుండి రద్దు చేస్తూ, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కాంగ్రెస్ పార్టీ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఎవరైనా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ కాసుల అంజయ్య గౌడ్, కౌన్సిలర్ రావుల జంగయ్య, నాయకులు కొయ్యడ శ్రీనివాస్, గునిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.